ఋణముక్తుడు

శ్రీనివాసరావు అప్పుడే ముఖం కడుక్కొని వచ్చి, వాలుకుర్చీలో కూర్చున్నాడు. ఇంతట్లో పేపరుకుర్రాడు పేపరిచ్చాడు.

శ్రీనివాసరావు మొదటి పేజీలో ముఖ్య శీర్షికలుచూసి రెండో పేజీనుండి మూడో పేజీలోకి వచ్చాడు,

బి. ఎ. రిజల్ట్సు వచ్చాయి.

గజగబ నంబరు వలికాడు.

'అనంతం' నెగ్గాడు.

సంతోషం వేసింది. అపరిమితమైన సంతోషం. చాలమందికి లభ్యంకాని ప్రత్యేక సంతోషం తనకివాళ లభ్యమైంది. గర్వంగా తనలోతానే నవ్వుకున్నాడు. శ్రీనివాసరావుకు ఏడేళ్ళక్రితం అనంతాన్ని తనయింట చదివించే ఏర్పాటు ఎలా అయిందో జ్ఞప్తికి వచ్చింది.

తను అనంతం యింటికి వెళ్లాడు. అనంతం తన పెదతండ్రి మనుమడు. ఆయేడే అనంతం మూడోఫారం పాసయేడు. అప్పుడు అనంతం తల్లి అంది: "బాబూ! శ్రీనివాసూ! నిన్ను ఒక్కటి కోరాలనుకుంటున్నాను. అనంతం చదువు ఎలా సాగుతుందో తెలీకుండావుంది. నా స్థితిగతులు నీవెరగనివికావు. మీ అన్నగారే వుంటే ఏదోచేసి చదివించేవారే. కానీ నా సాహసం అంతదేమీకాదు.

ఈభారం నీమీదే వేస్తున్నా. వీలున్నది ప్రతీనెలా పంపుతా. నువ్వు వాడిని నీకొడుకులా భావించి విద్యాబుద్ధులు గరపి పెద్దవాణ్ణి చెయ్యాలి. కాదనవు నువ్వు. నీ వొదిన కోర్కె చెల్లిస్తావుకదూ!"

ఆమెగొంతూ, ఆమెదీనత్వమూ, ప్రాధేయతా - తనలో కదలికను తెచ్చాయి. మారుమాటాడకుండా అలాగే అన్నాడు. తనతో కూడా అనంతాన్ని తోడ్కొని వచ్చాడు యింటికి.

లక్ష్మి సంగతి తెల్సుకుని అంగీకారమే తెల్పింది. తనయిద్దరి పిల్లలతో అనంతమూ ఒకడనుకుంది.

మూడేళ్లు గడచి స్కూలుఫైనలు పాసయాడు. అనంతం తల్లి 'చేసిన వుపకారానికి' కృతజ్ఞతచెప్పి తర్వాత ఉద్యోగమూ యిప్పించ కోరింది.

తను ఒప్పుకోలా. బి. ఎ. పూర్తిచేయించాడు అనంతాన్ని.

ఇవాళే తను తలపెట్టిన సత్కార్యం, ప్రసాదించిన విద్యాదానం సార్థకమయింది. తనజీవితంలో ఎంతవిశేషం!

ఆలోచనలలో తన్మయుడయాడు. లక్ష్మి కాఫీతెచ్చి అందిచ్చింది.

"రిజల్ట్సు వచ్చాయి లక్ష్మీ! అనంతం పాసయేడు."

"ప్యాసయేడా! చాలబాగుందండీ, మన శ్రమకు ఫలం దక్కింది."

"ఆఁ దక్కకేమవుతుంది? నా ఆశయం మంచిదాతే. మరి టెలిగ్రాం యిప్పిస్తా అనంతానికి."

"అవునండీ. వెంటనే యివ్వండి. అయినా పల్లెటూరికి అందుతుందా వేగంగా?"

"ఆఁ రెండుమైళ్ళేకదూ! టెలిగ్రాఫ్ ఆఫీసుకు మైలేజి చెల్లించాలి."

"అయితే వెళ్తారా బజారుకు?"

"ఆఁ"

* * *

శ్రీనివాసరావు టెలిగ్రాం యిచ్చి యింటికివస్తున్నాడు. స్నేహితుడు భాస్కరమూర్తి కనిపించాడు.

"పంసూనా"

"ఏమిటోయ్ ఎక్కడ్నుంచి?"

"టెలిగ్రాఫ్ ఆఫీసుకు వెళ్లా."

"అదెందుకోయ్?"

"మా యింట్లోవుండి చదువుకొనేవాడే అనంతం? ఆ అబ్బాయి బి. ఎ. పాసయేడు. అతనికే టెలిగ్రాం."

"ఆ! బాగుందోయ్. బి. ఎ. వరకూ చెప్పించావ్. అసాధ్యుడివోయ్."

"ఏదోలెద్దూ-చేతనైనది చేశాను."

"అయినా ఎందరుంటారు నీవంటి సదాశయులు!"

శ్రీనివాసరావు యింటిసమీపానికి వస్తున్నాడు. పొరుగింటాయన్ని పలకరించి:

"అనంతం పాసయేడండి" అన్నాడు.

"అలాగా! మంచిపని చేశారండీ శ్రీనివాసరావుగారూ! మీ వుదారబుద్ధిని మెచ్చుకోవాలండీ. ఒక కుర్రవాడ్ని బాగుచేసి ఆ కుటుంబానికి ఉపాధి కల్పించిపెట్టారు."

"ఏదో...ఏమాత్రం..! నేను చెయ్యగలిగిన ధర్మం చేశా."

శ్రీనివాసరావులో ప్రతి రక్తాణువూ తన సామర్థ్యాన్ని, ఘనకార్యాన్ని తలచుకొని మురిసిపోతున్నది.

* * *

మర్నాడు శ్రీనివాసరావును ఆఫీసులో మిత్రులందరూ అభినందించారు.

"మీరు నిజంగా యీ ఏడేళ్లూ చదివించడంచూస్తే మాకు ఆశ్చర్యంవేస్తుంది. మీ అభిమానం ఎంత గొప్పదండి!"

"మీరు ఆదర్శవాదులు. ఆ ఆదర్శం ఆచరణలో చూపించారు. ఈ రోజుల్లో ఇన్నేళ్ళు యింట్లో వుంచుకొని చదివించడం సామాన్యమా!"

ఇలాగే పలువురు మిత్రులు శ్రీనివాసరావును కొనియాడారు. అతని హృదయమంతా సంతృప్తితోనూ, సరదాతోనూ వెల్లివిరియగా జవాబిచ్చాడు.

"అబ్బాయిని విద్యాబుద్ధులు చెప్పించి పెద్దవాణ్ణి చేశాను, ఏదో మనపేరు చెప్పుకొని సుఖిస్తాడుగదా అని. ఇప్పుడు నాళ్ళు చీ చాలావరకూ వదలిపోయింది. ఏదో సామాన్యులం యింతకంటే..."

"బాగుంది మీరనేమాట! ఇదెం తక్కువ త్యాగంటండీ! మాకాసాహసం ఏదీ?"

శ్రీనివాసరావు మౌనంగా క్షణం మైమరచేడు. తను నిజంగా గొప్పపని చేశాడా! అవును. నిజంగా గొప్పపనే!

* * *

అనంతం వచ్చాడు.

శ్రీనివాసరావు అనంతాన్నిచూస్తే శివి ప్రదర్శిస్తాడు.

అనంతం శ్రీనివాసరావునుచూస్తే అణకువ చూపుతాడు.

అనంతాన్ని భావికార్యక్రమం ఏమిటన్నాడు.

"ఏముంది, మీరున్నారు ఏ నిర్ణయానికీ.."

"అవును ఎంప్లాయిమెంటులో పేరు రిజిష్టరు చేస్తావా?"

"అలాగే."

అనంతం శ్రీనివాసరావు అడుగుజాడల్లో మెలగుతాడు. అంతే. మెలగాలి.

శ్రీనివాసరావు ఏడేళ్ళు తనయింట వుంచుకొని పోషించాడు. అందుకు అతని మాట జరపాలి.

అనంతం నాల్రోజులు పోయింతర్వాత దేశం తిరిగిరావటానికి తన స్నేహితుడొకడు రమ్మన్నాడని, వారంరోజుల్లో తిరిగివచ్చేస్తానని శ్రీనివాసరావుతో అన్నాడు.

అంగీకరించలా శ్రీనివాసరావు.

"అదేమిటోయ్! నేడో రేపో ఇంట ద్యూటీకి పిలుస్తారు. నేను నిన్ననే కల్సుకున్నా ఎంప్లాయిమెంటు గుమస్తాను. ఇపుడు ఖర్చే ఎలాగు?"

అనంతం కాదనలేదు. తను ఎలా కాదనగలడు? కానీ అతని వ్యక్తిత్వం కొంచెం గిజగిజలాడింది.

అనంతం వుద్యోగంలో ప్రవేశించాడు. ఏం వుద్యోగం దొరుకుతుంది? గుమస్తా! బి. ఎ. ప్యాసయినా గుమస్తాయే. మరోటైతే ఎలా దొరుకుతుంది? ప్రవేశించాడు.

శ్రీనివాసరావు మనసు అనంతాన్ని గురించి యింకా సంతోషపడింది.

అనంతం శ్రీనివాసరావింట్లోనే భోజనాదికాలు నెరవేరుస్తూ వుంటున్నాడు. ఏడేళ్ళుగా చేస్తూ వచ్చిన కార్యక్రమం నేటికీ తప్పలేదు.

ఉదయానే బజారుకు వెళ్ళి కూరలు వగైరాలు యింటికి చేర్చటం ప్రారంభమై, లక్ష్మీదేవి, శ్రీనివాసరావుల కటాక్షవీక్షణాలకు అనువుగా అవసరోపచారాలు నిర్వర్తించడం వరకూ అన్నీ యథావిధిగా సాగుతున్నాయ్.

శ్రీనివాసరావు తను చేయగలిగినదానికి దేనికో కొన్నాళ్ళు ఆరాటపడ్డాడు. అయితే ఆ ఆరాటం అట్టేనాళ్ళు వుండనక్కర లేకుండా తన దూరపు బంధువుల్లో ఒక బడిపంతులు వచ్చి, ఆ కొత్త వేదనా ఉపశమించే దారి చూపాడు. అంతేకాదు. తనమండి బ్రహ్మాండమయిన ఉపకారం అరించి వెళ్ళాడు. అంచేత, శ్రీనివాసరావు స్వతహాగా త్యాగచింత గలిగినవాడు కనుక, అనుకున్నదానికంటే ఎక్కువగా సంతృప్తుడవగలిగే అవకాశం కల్గింది.

*   *   *

అనంతం తల్లి శ్రీనివాసరావు లేఖ చూసుకొని వచ్చింది.

విషయం చెప్పి శ్రీనివాసరావు పిల్లకుటుంబాన్ని వర్ణించి చెప్పాడు.

ఆమె అంది: "కన్నతల్లిని. వాడొకయింటివాడు అవటం కంటే నాకేం కావాలి? అయితే మా స్థితిగతులు నీకు తెలియనివి కావు. పిల్లడికి నీవు సమకూర్చిన విద్యాధనం తప్ప మరేం లేదు, ఇప్పుడు ఖర్చులకేనా..."

"ఇదిగో-వాట్ని గురించి ఆలోచించకండి. నేనున్నాగా! అయితే ఒకటి. కట్నం ఎక్కువ వాంఛించలేము. నా మిత్రుడు హైస్కూల్లో బడిపంతులు."

"నీ యిష్టం నాయనా!-సహజంగా కుర్రవాడి తల్లిని కనక కట్నం పుచ్చుకోవాలని వుంటుంది. కాని నాకే ఆడపిల్ల వుంటే... అయినా నీవు తలపెట్టి జరుపుతున్నావ్. నా అడ్డంకి ఏమీ వుండదు. అయినా అనంతాన్ని తెలుసుకోవాలికదా"

"అవునమ్మ అనంతాన్ని అడగండి. అతని అంగీకారం లేకుంటే ఎలాగా?"

"అదేమిటి? అనంతం నీ మాట తీసేస్తాడా బాబూ!" నిజమే నన్నట్టు తలవూపాడు.

శ్రీనివాసరావు భోజనంచేసి పడకగదిలోకి వెళ్ళాడు.

అనంతమూ, తల్లీ మాటలాడుకోడం విన్పిస్తూంది. అనంతం గొంతు :

"అమ్మా! ఇంకానా - వద్దమ్మా! యీ సహాయం యింకా వద్దమ్మా! ఇప్పటికే వారికి చాలా ఋణపడివున్నా".

శ్రీనివాసరావు తనపట్ల అనంతం చూపుతున్న సద్భావాన్ని, వినయాన్ని అనంతం మాటల్లో విని చాల సంబరపడ్డాడు.

అనంతం అంటున్నాడు :

"అమ్మా! నీకేం తెలీగు. ఏడేళ్ళు నేనిక్కడ ఎలా వున్నానో! నాకేలోటూ జరగలేదు. కాని నేను ఒక్కరోజూ స్వేచ్ఛగా లేను. స్వతంత్రంగా తిరగలేదు. ఆలోచించలేదు. నన్ను యిన్నేళ్ళు యిక్కడ పరాధీనజీవిగా వుంచావు. ఇప్పటికైనా నాకు విముక్తి కలుగనియ్యి.

ఇంకా ఆ వచ్చేపిల్లా నాలాగా బాబాయ్ గారికి జీవితాంతమూ ఋణపడి వుండకూడదమ్మా!"

అనంతం తల్లి-కొడుకు మాటకు సంభ్రమంతో నిరుత్తర అయి అతన్ని చూస్తూ కూర్చుంది. ఆమెకు ఏం తోచలేదు. ఇన్నేళ్లు వుపకారం చేసి విద్యాబుద్ధులు గరపిన శ్రీనివాసరావు నేనా యిలా అంటున్నాడు తనకొడుకు! ఇంత విశ్వాసఘాతకుడా తన అనంతం! అనుకుంది. ఆమెకు కొంత బాధకల్గింది. 'శ్రీనివాసరావు గురించి అపార్థంచేసుకుంటున్నా'వని గట్టిగా గద్దించి అంది

"ఏమిట్రా అనంతం! ఏరిగే మాటాడుతున్నావా? ఎవరినిగురించి నీవనేది? నిన్ను ఏడేళ్ళు సర్వోపచారాలుచేసి, పెద్దచేసిన శ్రీనివాసరావు బాబాయ్ నేనా అంటున్నది?"

తల్లి కోపం తగ్గటానికి కొన్ని నిముషాలు మౌనం వహించాడు అనంతం. తర్వాత అన్నాడు:

"అవునమ్మా! శ్రీనివాసరావు బాబాయ్ నే. నీకు తెలీగు. ఇంక నేనిక్కడ వుండలేను. ఈ బానిసతనానికి రేపటినుంచే విముక్తి- మళ్ళీ నేను స్వతంత్రునిగా నీకళ్ల ముందుకు వస్తా- శ్రీనివాసరావు బాబాయిని నా జన్మలో మరచిపోను—అతని అవ్యాజమయిన ఆదరాభిమానాలు మరచిపోను. అతని ఋణం తీర్చుకొనే తరుణోపాయం వెతుకుతూనే వుంటా—క్షమించు" అనంతం అక్కడనుంచి తప్పుకొని పోయాడు.

అనంతం తల్లికి ఏమీ పాలుపోలేదు. ఆమెగుండె దడదడలాడింది క్షణం. కోపంతో వుడికిపోయింది మరుక్షణం. అయినా ఆమె

(28 పేజి చూడండి)

★ అవిముక్తుడు ★

(23 వ పేజీ తరువాయి)

కన్నకొడుకుతో ఏమీ అనలేకపోయి, అచలనంగా వుండిపోయింది.

శ్రీనివాసరావు తనగదిలో మతిపోయినవానిలా అయిపోయాడు.

అతనిమనసులో అనేక ఆలోచనలు సంఘర్షణ ప్రారంభించాయి.

తనునిజంగాస్వార్థపరుడేనా? లోకంలో యితరులకు అనేక ఉపకారాలు చేసే వ్యక్తులంతా స్వార్థపరులేనా? స్వార్థం లేకుండా ఎవరూఏపనులూ చేయనే చేయరా?నిజమా?

నేను యిన్నేళ్లు అనంతానికి చేసిన సహాయమంతా ఏమిటి? నేనేం ప్రతిఫలం కోరేను?

అయినా అనంతం—అమాయకుడూ,విధేయుడూ,మితభాషి అయిన అనంతం-నాపోషణలోనాయింట్లో ఏ వేదన అనుభవించేడు?

మరెందు కిలా వాపోతున్నా డిప్పుడు? నేను యీ అనంతానికి విద్యాదానం చేసి సంబరపడడం తప్పా? అనంతం జీవితాంతము నాకు వినమ్రుడు, అనుకూలుడు అయి వుండటంలో దోషం ఎందుకుంటుంది?

బి. ఏ చదివించి. వుద్యోగం వేయించి అభివృద్ధికి తెచ్చానే! ఇంకా మిగిలివున్న కాస్త సదుపాయమూ వివాహం కూడా జరిపించి అతణ్ని జీవితంలో కృతార్థుని చేయాలనుకుంటున్నా. ఇదేం తప్పు? నిజంగా స్వార్థపరుణ్నే అవుతే అంతా నన్నుగురించి మంచిగా ఎందుకు చెప్పుకుంటారు?"

శ్రీనివాసరావు మెదడులో చాలా ఆలోచనలు వచ్చాయి. తను ఎప్పుడూ స్వార్థపరుడు కాడని, ఉదారుడినని అతని నమ్మకం.

అంచేత తన్నుగురించి ఎట్టి సందేహము, అపోహ వుంచుకోక నిశ్చింతుడయ్యాడు.

అనంతం ఎలా వెళ్ళిపోతాడు? ఎక్కడికి వెళ్లిపోతాడు? ఎందుకు వెళ్లిపోతాడు? తన త్యాగాన్ని కాదని, తనమాటను కాలదన్నగలిగేవాడేనా అనంతం అనుకుంటూ నిద్రపోయాడు శ్రీనివాసరావు.

ఉదయం కాఫీ త్రాగింతర్వాత అనంతాన్ని పిల్చాడు శ్రీనివాసరావు.

అనంతం ప్రయాణ సన్నాహంలో వున్నాడు. శ్రీనివాసరావు లేచినసుంచీ అది పసికట్టే వున్నాడు.

అనంతం రాగానే శ్రీనివాసరావు తన సహజ ఔదార్యాన్ని చూపుతూ అన్నాడు.

"ఇదుగో అమ్మ చెప్పిన విషయం నువ్వు ఆలోచించే వుంటావ్. నీ శ్రేయస్సుకోరుతూ యిప్పటివరకు చేస్తూవచ్చిన అన్నిటివలె ఈ సహాయాన్ని కూడా నీవు అందుకోక తప్పదు. నీకేం నేను ముప్పు తీసుకురాలేదు. పోని నీ సహచరుల్ని సంప్రదించు. యుక్తవయస్కుడవు– అమ్మ నీ వివాహంగురించి ఉబలాటపడుతూన్నది. నాచేతులమీదనే యీ శుభకార్యము జరపాలని నా కోరిక. ఇవాళ మంచిది. పిల్లను చూడడానికి వాళ్ళూరు వెళ్లాలి. ఇప్పుడే తొమ్మిదింటికి బస్సులో బయల్దేరుదాం."

అనంతం ఎన్నో అనేయాలని మహా ఆత్రుతపడ్డాడు. కానీ ఒక్కమాటా అనలేకపోయాడు.

శ్రీనివాసరావుతో ప్రయాణమయ్యాడు.

* * *

అనంతం భార్యతోనూ. తల్లితోనూ శ్రీనివాసరావుగారి ఔదార్యంలో, వారింట ఒకగదీ-వంటిల్లు వాడుకుంటూ జీవితం సాగిస్తున్నాడు.

అనంతం శ్రీనివాసరావుగారింట ప్రవేశించిన ప్రారంభంలో అలవాటుపడిన కార్యకలాపాలలో వేటినీ విస్మరించక విధ్యుక్తంగా నిర్వర్తించుకుపోతున్నాడు.

శ్రీనివాసరావు తాను అనంతం సమస్తాభివృద్ధికి కారకుడినయ్యానని పొంగుతు లావెక్కసాగేడు.

అనంతం శ్రీనివాసరావుగారి సానుభూతి, సహకారాల్లో శల్యావశిష్టుడు కాసాగేడు.

శ్రీనివాసరావు ఉదారగుణం పలువురు మెచ్చుకుంటూ, "అనంతం ఎంత అదృష్టవంతుడు!" అనుకుంటారు. ★

అద్దం పగిలింది

(26వ పేజీ తరువాయి)

కులాసాగా వుందట. వంటా, ఇతరపనులూ చేయడానికి పనిమనుషుల్ని పెట్టుకున్నారట. అమ్మమ్మకి ఈ కబురు వినేసరికి కొండంతభారం తీసినట్టయింది.

* * *

నెల తిరక్కుండానే నాన్నకి మళ్లా కబురు మామయ్యకొడుక్కి పుట్టువెంట్రుకలు తీస్తారట. అమ్మ, నాన్న ఓ నాటి సాయంకాలం కనుచీకటిపడేవేళ గుమ్మంలో బండిదిగారు. నేను అమాంతం వెళ్లి అమ్మను కావలించుకున్నాను. ఇంటిల్లిపాదికీ అమ్మ ఏమిటో ఎక్కడనుంచో దిగివచ్చినట్టనిపించింది.

* * *

నాకుమాత్రం ఇప్పటికీ అద్దం పగలడం చూసినా, చప్పుడువిన్నా, ఆ నాటి సంఘటన జ్ఞాపకంవచ్చి, 'అప్పుడైతే అమ్మ తిరిగివచ్చింది; ఇప్పు డెక్కడనుంచి వస్తుంది,' అనిపించి మనసును కలచివేస్తుంది. ★